విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 01 మార్చి 2024 8పేజీలు

నేటి నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

పకడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో మొత్తం ఈ పరీక్షలకు 32,757 మంది హాజరుకానుండగా అందులో జనరల్ లో 28225 మంది లొకేషన్ లో 4532 మంది ఉన్నారు . ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరపరీక్షలకు 15,905 మంది ,రెండో రెండో సంవత్సరం పరీక్షలకు 16,852 మంది హాజరు కాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి కాపీలకు ఆస్కారం లేకుండా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో సిట్టింగ్ ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు.

2

సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత

బాల్య వివాహాలు జరగరాదు - పర్యావరణ హితంగా బ్రహ్మోత్సవాలు - కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన స్వామి అమ్మవార్ల దర్శనాల విషయంలో సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తిరుపతి కలెక్టరు డాక్టర్ లక్ష్మీశ చెప్పారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాంగణంలోని తినేత్ర అతిథి గృహంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కలెక్టరు లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాశివరాత్రి, రథోత్సవం, కళ్యాణోత్సవం, గిరి ప్రదక్షిణ రోజుల్లో భక్తులు అధికంగా రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. భారతీయ సంస్కృతిలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాలను, ఎదుర్కొన్న ఇబ్బందులు గుర్తించి వాటిని అధిగమించి ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ శాఖ వారు సమన్వయంతో పూర్తిస్థాయిలో నగరం, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీరు, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత, పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలన్నారు. ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేయగలిగితే భక్తులకు సమాచారం పూర్తిగా తెలుస్తుందని కలెక్టరు అభిప్రాయపడ్డారు. అన్నదానం సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు కావాలన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్,

2లో

కల్లాల్లోనే ధాన్యం...

- రైతుల కళల్లో కంటతడి - అప్పులఉబ్బిలో అన్నదాతలు
- గిట్టుబాటు ధర ప్రకటించని ప్రభుత్వం
- గ్రామాల్లో దళారుల హవా...?

2లో

విశాలాంధ్ర - దొరవారిసత్రం : ఆరుగాలం అన్నదాతలు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పండించిన పంట ఆ పంట పొలాల్లోనే పట్ల క్రింద ఉండి రైతుల కళ్ళల్లో కంటతడి తలపిస్తుంది. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మద్దతు ధర ను ప్రకటించకపోవడంతో దళార్ల చెప్పిన ధరకే పంటను రైతుల అమ్మేసి అప్పులు ఊబిలో ఇరుక్కునిపోయి నష్టాల బాట పడుతున్నారు. ప్రభుత్వం రైతుల నుండి పంటను కొనుగోలు చేసి ధాన్యం కొనుగోల ద్వారా పలు రైస్ మిల్లలకు తరలించి గిట్టుబాటు ధరను రైతులకు అందించాలి. కానీ ఎక్కడ కూడా రైతుల నుండి పంటను కొనుగోలు చేస్తున్న దాఖలు లేవని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిజాయతీపై వేటు

విశాలాంధ్ర -చిత్తూరు: నిజాయితీగా విధులు నిర్వహించడం అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపడం ఆ ఎస్సై పాలిట శాపంగా మారింది . నీతి నిజా యితీగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు అందుకున్న ఆ ఎస్సై కి ఉన్నతాధికారులు రెండు నెలలకే బదిలీని బహుమతిగా ఇచ్చారు. విధి నిర్వహణలో ఉత్తమ

సేవలు అందించినందుకు జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని ఆ ఎస్సైకి పురస్కారాన్ని అందించిన పోలీసు ఉన్నతాధికారులు మరో నెల రోజులకే అధికార పార్టీ నేతల ఒత్తిడితో బదిలీ చేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బి కొత్తకోట ఎస్సై గా పనిచేస్తున్న రామ్మోహన్ రెండువేల క్రితం గుడిపాల ఎస్సైగా బదిలీచేశారు.

2లో

తెలుగుదేశం పార్టీకి పుత్తూరు సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత అశోక్‌రాజు రాజీనామా

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పుత్తూరు సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ డా.కొండూరు అశోక్‌రాజు తెలుగు దేశం పార్టీకి రాజీనామాచేశారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీలో నన్ను ఆదరించి, నాకు అవకాశం కల్పించినందుకు టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడుకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.పరిస్టితుల దృష్టా, కొన్ని అనివార్య కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి
- జీవో నెంబర్ 17 రద్దు చేయాలి

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పైన ఆల్ ఇండియా పిలుపుమేరకు ఈరోజు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర మహాధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమస్యలు 2018 నుండి ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయపోగా జీవో నెంబర్ 17 తెచ్చి కొట్లాది రూపాయలు దారిమల్లించి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలకు మళ్లించుకొని సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం చేయడం జరిగింది. 1996 సట్ట ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలైన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా ఈ సంక్షేమ పథకాలు కార్మికులకు అందజేయాలని తీర్పు ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2007లో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయింది అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకోవడం జరిగింది వారి కొడుకు అయిన నువ్వు తండ్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేయకుండా జగనన్న పథకాలు అని చెప్పి భవన నిర్మాణ కార్మికులు కడుపులో కొడుతున్నావ్ అన్ని రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల అమలు అవుతున్న ఈ రాష్ట్రంలోనూ చేయకుండా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిర్వీరం చేస్తున్నది. ఈ రాష్ట్రంలో 32,000 క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నవి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ కార్మికులు 22 లక్షల మంది పైగా రిజిస్టర్ చేసుకోవడం జరిగింది.

2లో

నేటి నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి) ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగున్నాయి. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులు సౌకర్యార్థం ప్రతి పరీక్షా కేంద్రం వద్ద నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు తాగునీటి సదుపాయం వేసవి నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించమని అధికారులు తెలిపారు. విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆలస్యం అయితే ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని తెలిపారు. ఈసారి జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని పి సి ఆర్ కళాశాలలో ప్రశ్నాపత్రాలు జారీ చేయడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి మూల్యాంకన కోసం వచ్చే ప్రశ్న పత్రాలను అక్కడే భద్రపరచునున్నారు.

కల్లాల్లోనే ధాన్యం...

(మొదటి పేజీ తరువాయి) పెట్టుబడులు బారెడు... దిగుబడిలో మాత్రం అంతంత మాత్రమే. దొరవారి సత్రం మండల పరిధిలోని అక్కర, పాక పోలిరెడ్డి పాలెంఏకొల్లు ,నెలబల్లి కల్లూరు, కల్లూరు కండ్రిగ ,శ్రీధనమల్లి ఉచ్చూరు, తనయాలి బూదూరు తదితర గ్రామాలలో అధికంగా వరి పంటనే వేస్తారు. అయితే వరి పంట వేసినప్పుడు నుండి ఆ వరి పంటకు తెగులు బెడదతో పంట అధికంగా దెబ్బతింది.దీనికి తోడు తుఫాను ప్రభావం వల్ల మరి కొంత పంట దెబ్బతింది. ఓవైపు తెగుళ్లు మరోవైపు ప్రకృతి వైపర్యంలను దాటి పంటను పండించిన రైతులకు ధరలు లేక నిరాశగా మిగులుతున్నారు. వాస్తవానికి వరి పంట సాగుకు ఎకరాకి 30 నుండి 35 వేల రూపాయలు పెట్టుబడి అవుతున్నాయి. అయితే పెట్టుబడి మాత్రం భారీగా అవుతున్న దిగుబడి మాత్రం అంతంత మాత్రమే అవుతున్నాయి. అయిన పంట కూడా ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించకపోవడంతో దళార్ల చెప్పిన రేట్లకే పంటను అమ్ముకొని అప్పుల ఊబిలో అన్నదాతలు ఇరుక్కుని పోతున్నారు. కనబడని ధాన్యం కొనుగోలు కేంద్రాలు...... గత నాలుగేళ్ల నుండి ఎక్కడ కూడా దాన్యం కొనుగోలు కేంద్రాలు కనబడడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దానం కొనుగోలు కేంద్రాలు వాటి తీరు ఎక్కడా కనబడకపోవడంతో ప్రతి గ్రామాలలో దళార్ల హవా నే నడుస్తుంది. రైతులు దళాలు చెప్పే ధరలకు పంటను అమ్మ లేక మరోవైపు పండించిన పంటను ఏం చేయాలో తెలియక ఆ పంట పొలాల్లోనే పట్ల కింద పంటను పెట్టి రైతన్నల కంటతడి పెడుతున్నారు. అధికారులు మాత్రం రైతుల కష్టాలను పట్టించుకోవడంలేదని పలువురు వాపోతున్నారు.

సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి) పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ఐసీడీఎస్, పోలీస్ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లింగోద్భవం మహాశివరాత్రి కి ప్రత్యేక బందోబస్తు, భద్రత ముఖ్యమన్నారు. మెడికల్ క్యాంపులు, 108 అందుబాటులో వుండాలన్నారు. ఆర్టీసీ బస్సులు భక్తుల సౌకర్యం సరిపడా ఉండాలన్నారు. వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగరాదన్నారు. కమాండ్ కంట్రోల్ లో అన్ని శాఖల అధికారులు ఉండాలని... అందిన సమాచారానికి సత్వరమే స్పందించి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఫైర్ అధికారులు దేవాలయంలో అన్ని పరికరాలు సర్టిఫై చేయాలన్నారు. సెల్ ఫోను సిగ్నల్ లు సరిపడా ఉండేలా సంబంధిత నెట్వర్క్ ల స్ట్రెంత్ పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎకో ఫ్రెండ్లీ (పర్యావరణ హితం) పండుగ గా బ్రహ్మోత్సవాలు జరగాలని... ప్లాస్టిక్ వాడకం ఉండరాదన్నారు. ఫ్లెక్సీలు నియంత్రించాలన్నారు. ప్లాస్టిక్ పై అధికారులు ఎన్ఫోర్స్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని ఆయన కోరారు. స్వీప్ ఓటర్ అవేర్నెస్ స్టాల్, దిశా స్టాల్, ఆరోగ్యశ్రీ కౌంటర్, మాతా శిశు సంరక్షణ సలహా కేంద్రం తదితరాలు ఉండాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో వైద్య సిబ్బందికి సంబంధించిన ఒక ఏఎన్ఎం మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇక జిల్లా ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ... నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ జరగాలన్నారు. ఆలయ సిబ్బంది, అధికారులకు గుర్తింపు కార్డులు లేదా పాస్ ఉండాలన్నారు. లేకుంటే అనుమతి ఉండదన్నారు. కమాండ్ కంట్రోల్, అవసరమైన చోటల్లా సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్విమ్మర్స్ అవసరం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణ అధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, అదనపు ఎస్పీ లు రాజేంద్ర, కుల శేఖర్, విమల కుమారి, డీఎస్పీ ఉమా మహేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నిజాయతీపై వేటు

(మొదటి పేజీ తరువాయి) ఈయన జిల్లాలో ఎక్కడ పనిచేసిన ప్రజలకు సత్వర న్యాయం చేసి, శాంతి భద్రతల పరిరక్షణకు పాటుప డుతూ ముక్కుసోటి వ్యక్తిగా గుర్తింపు పొందారు. విధి నిర్వహణలో ప్రత్యేకతను చాటుకున్న ఆయన ఉన్నతాధికరుల నుండి అనేక ప్రశంస పత్రాలు, అవార్డులు , రివార్డులు స్వీకరించి పోలీస్ శాఖలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన గుడిపాల ఎస్సైగా బదిలీ చేశారు. ఆయన గుడిపాల ఎస్సైగా భాద్యతలు స్వీకరించినప్పటి నుంచి మండలంలో అసాంఘిక కార్యక్రమాలైనా సారాయి తయారు చేయడం విక్రయించడం, కర్ణాటక నుంచి అక్రమ మద్యం రవాణా, పేకాట స్థావరాలపై ఉక్కుపాదం మోపారు . ఒక ప్రజా ప్రతినిధి బంధు వర్గం నిర్వహిస్తున్న పేకాట స్థావరాల దాడి చేసి కేసు నమోదు చేశారు. మండలంలో ఈ రెండు నెలల కాలంలో 25 నాటు సారాయి కేసులు నమోదు చేసి సుమారు 1000 లీటర్ల నాటు సారాను సీజ్ చేశారు. 5 కర్నాటక అక్రమ మద్యం కేసులు నమోదు చేశారు. ఇందులో సుమారు నాలుగు సంత్సరాలుగా పోలీస్ ల కళ్ళు కప్పి కర్నాటక అక్రమ మద్యం అమ్ముతున్న ఒక బడా నేతను పట్టుకొని జైలుకు పంపినారు . అయితే సంఘ విగ్రహ శక్తులకు సహకరించే కొంతమంది అధికార పార్టీ నాయకులకు ఇది నచ్చలేదు. వారు చెప్పిన మాట వినలేదని, అసాంఘిక కార్యకలాపాలకు సహకరించలేదని , ఎవరీ మాట వినడని ఎలాగైన ఎస్సైని బదిలీ చేయాలని పోలీస్ అధికారులపై ఒత్తిడి పెంచి బదిలీ చేయించారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతూ శాంతి భద్రతలను గాడిని పెడుతున్న తరుణంలో ఎస్సైని ట్రాన్స్ఫర్ చేయడం మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) వారికి అందరికీ ఎటువంటి సదుపాయాలు లేక అనారోగ్యాన్ని పడి బిల్డింగులు పైనుంచి పడి చనిపోతున్నారు వీరికి మేటర్ నుండి బెనిఫిట్ గాని సహజ మరణం గాని ఇవన్నీ రావట్లేదు అని ఆవేదన గురవుతున్నారు లేబర్ ఆఫీసులో గత ప్రభుత్వం పనిముట్లు కార్మికులకు అందజేయడం జరిగింది. అవి ఇంకా కొన్ని లేబర్ ఆఫీసులో చెదలు పట్టిపోతున్నాయి అవన్నీ కార్మికులకు అందజేయాలని అనేక తప్పదు కారులకు విన్నవించుకున్న ఈ రాష్ట్ర కార్మిక మందికి అనేక పాలుగా చెప్పిన వినతి పత్రాలు ఇచ్చిన ఉపయోగం లేకపోయింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్వదీపించి కార్మికులకు రావాల్సినటువంటి క్లెయిమ్స్ అన్ని రిలీజ్ చేసి ఆ పనిముట్లన్నీ కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నాం పట్టణ మండల ప్రాంతాలలో భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాల మంజూరు చేయాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని తదితర అంశాల పైన ఈరోజు రాష్ట్రీయవ్యప్తంగా కలెక్టర్ కార్యాలయంగా ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే ఇవన్నీ గుర్తించి పై డిమాండ్లన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మేము తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఏఐటిసి జిల్లా నాయకులు ఎన్ శివా కేవైరాజా సిహెచ్ శివ వైఎస్ మనీ భవన నిర్మాణ కార్మికులు నగర అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు రిబాబు శెట్టిపల్లి రవి చంద్రబాబు శ్రీనివాసులుఆదం వీరయ్య బుల్లెట్ వెంకటేష్ తిరుమలయ్య కేశవ అర్జున్ బాలాజీహరి ఏసు పద్మనాభిరెడ్డి ప్రమీల జై రావు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్స్ ఫోలియోను విజయ వంతం చేయండి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మండల అధికారులు పల్స్ పోలియో పై న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 3 వతేది ఆదివారం న పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహిచాలని ప్రభుత్వ ఆదేశాలు. ఈ క్రమంలో మండలం లో 5 సం.లోపు గల పిల్లల కు ఫోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజం ను తయారుచేయలని అధికారులు కు సూచించారు. 3 వతేథి న మండలం లో ఎక్కడెక్కడ పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలో ముందస్తుగా అధికారులు ను సంప్రదించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఉప్పర పల్లి ,కందూరు వైద్యాధికారులు డా ,బాలాజీ ,విజయలక్ష్మి లు ,ఎం.ఈ. ఓ.2. శివరత్నమ్మ సిబ్బంది అమరనాథ్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 17 మంది ఎస్ఐలు బదిలీలు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో 17 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ అనంతరం రేంజ్ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు సిసిఎస్ లో ఉన్న ప్రసాద్ ను చిత్తూరు టూ టౌన్ కు, విఆర్ లో ఉన్న లోకేషను పెనుమూరుకు, గంగాధర్ నెల్లూరు లో ఉన్న రామాంజనేయులు యాదమరికి, గంగవరం లో ఉన్న ప్రతాప్ రెడ్డిని చౌడేపల్లి కి, సిసిఎస్ లో ఉన్న బాబును వీకోటకు, చిత్తూరు వి ఆర్ లో ఉన్న సుమన్ ను నగిరి కి, చిత్తూర్ ట్రాఫిక్ లో ఉన్న జయప్పను చిత్తూర్ డి సి ఆర్ బి కి, చిత్తూరు వి ఆర్ లో ఉన్న వెంకటేశ్వర్లను చిత్తూరు డి టి సి కి , ఐరాల లో ఉన్న వెంకటేశ్వర్లను వెదురుకుప్పనికి, వెదురుకుప్పంలో ఉన్న రమేష్ బాబును ఐరాలకు, కాణిపాకం లో ఉన్న శ్రీనివాసరావును గుడిపాలకు, అక్కడున్న రామ్మోహన్ ను కాణిపాకానికి, వి ఆర్ చిత్తూర్ లో ఉన్న స్వర్ణ తేజను డి సి ఆర్ బి చిత్తూరుకు, వి ఆర్ చిత్తూర్ లో ఉన్న సుబ్బారెడ్డిని డి టి సి కి, వి ఆర్ లో ఉన్న రాజ కుల్లాయప్పను ఎస్ఆర్ పురానికి, విఆర్ లో ఉన్న శాంతమ్మ ను దిశ పోలీస్ స్టేషన్ చిత్తూరుకు, చిత్తూర్ వన్ టౌన్ లో ఉన్న భారతిని స్పెషల్ బ్రాంచ్ చిత్తూరుకు బదిలీ చేస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం నుండి ఇంటర్ మెడియేట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఎస్.ఐ.వి.నరసింహులు మాట్లాడుతూ పరీక్షలు పూర్తి అయ్యేవరకు జరుగు ప్రదేశం లో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని ,అలాగే సమీపంలో జిరాక్స్ సెంటర్ లు మూసివేయాలని సూచించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా కోదండన్

విశాలాంధ్ర- గంగాధర్ నెల్లూరు : వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా గంగాధర నెల్లూరు మండలం విరక నెల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కోదండన్ నియమిస్తూ గురువారం నాడు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా కోదండన్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు జగనన్నకు డిప్యూటీ సీఎం నారాయణస్వామికి మంత్రి పెద్దిరెడ్డికి ఎంపీ మిధున రెడ్డికి జిల్లా అధ్యక్షులు భరత్ కు కృతజ్ఞతలు తెలిపారు వారి కోసం పార్టీ కోసం నేను ఎప్పుడూ పని చేస్తానని ఆయన అన్నారు అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో జగనన్న సీఎం చేసుకోవడమే నా లక్ష్యం అని అందుకు నేను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు.

నా కుమార్తెను ఆశీర్వధించి ఆదరించండి

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఉన్నత చదువులు అభ్యసించి రాజకీయంపై ఆశక్తి పెంచుకున్న నా కుమార్తె కృపాలక్ష్మిని నా పై చూపించిన ఆదరణను నా బిడ్డపై చూపించి ఆమె విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గురువారం కార్వేటినగరంలో విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ కుమార్తెను ఎమ్మెల్యే అభ్యర్థిగా నియామించాలని అభ్యర్థించానని, నా అభ్యర్థన మేరకు నా కుమార్తె కృపాలక్ష్మికి టికెట్ ఇచ్చిన సీఎం వైఎస్ జగనన్నకు తమ జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. నియోజకవర్గంలోని కార్యవర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ గెలుపుకు ఎలా కృషి చేశారో అదే విధంగా పని చేసి తమ కుమార్తె కృపాలక్ష్మిని ఆశీర్వధించి విజయాన్ని అందించి జగనన్నకు కానుకగా అందజేయాలని పిలుపునిచ్చారు. కృపాలక్ష్మికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడానికి కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథిన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి మంత్రి నారాయణస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి వెంట ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ,ఉప సర్పంచ్ శేషాద్రి,జిల్లా రైతువిభాగం కార్యదర్శి 'మురళీకృష్ణారెడ్డి, ధనశేఖరవర్మ, పలువురు ఉన్నారు.

హెచ్ఐవి పై అవగాహన

విశాలాంధ్ర - సదుం : చిత్తూరు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నాగరాజు కళాబృందంతే హెచ్ఐవితే ఎలా సోకుతుంది వాటి కావలసినటువంటి నివారణ చర్యలు ఏంటి అనే వాటిపై సదం బస్టాండులో కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం గురువారం. నిర్వహించారు దుర్ వ్యసనాలకు లోన్ కాకుండా మరి ఆదిమానవుల మొదలుకొని నేటి ఆధునిక మానవుని వరకు పుట్టినప్పటినుంచి సచ్చేంత వరకు కూడా అనేక వింత రోగాలకు గురవుతున్నట్లు వివరించారు.రోగాలకు తగ్గట్టు మందులు వేసుకుంటూ వస్తున్నరన్నరు .అయితే ప్రకృతికి అనుగుణంగా జీవించవలసిన మనిషి ప్రకృతికి విరుద్ధంగా దుర్వేసనలకు గురి కావడం వలన హెచ్ఐవి ఎయిడ్స్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి అన్నారు. ఈ మహమ్మారి మనిషినిప్రాణాలతో వదలని రక్తసి అన్నారు. ఇటువంటి ఎయిడ్స్ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కళాబృందం పాటల ద్వారా ఆటల ద్వారా ప్రచారం చేశారు. రోగులకు ప్రభుత్వం వారు కావలసినటువంటి సదుపాయాలు సహకారాలు అందిస్తున్నారన్నారు. ఏఆర్టి మందులు కౌన్సిలింగ్ సెంటర్స్ ద్వారా ఉచితంగా సరఫరా చేస్తారని చెప్పారు.వ్యాధి సోకిన పది సంవత్సరాల వ్యాధి బయటపడుతుందని అయితే భయపడనవసరం లేదు అని అన్నారు. ప్రపంచంలోఇప్పుడు ఉన్న వైద్య బృందం ఒక సవాలుగా నిలుస్తున్నటువంటి వ్యాధులకు తగ్గట్టుగా మందులను కనిపెడుతున్నారు కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని కలాబృందం అనేక రకాలుగా ప్రచారం పాటలతో ప్రజలను చైతన్య పరిచారు. చిత్తూరు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్స్ ఆధ్వర్యంలో నాగరాజ కళాబృందం గీతాంజలి, మునిరత్నం , మల్లికార్జున స్వచ్ఛంద సంస్థ చైన్ ఫండ్ ఇండియా సంస్థ పి దివ్య ,రాజేశ్వరి, గణేష్ పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ప్లాంట్‌తో మిగులు ఆదాయం

---- మున్సిపల్ చైర్మన్ హలీం భాష ----

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు గురువారం రోజున కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని చైర్మన్ అలీమ్ భాష అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో అజెండాలో ఉన్న అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు 15వ వార్డ్ కౌన్సిలర్ మనోహర్ పేర్కొన్నారు నక్క బండ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ట్యాక్స్ ఫిక్స్ చేయాలని దీనివలన మున్సిపాలిటీకి ఆదాయం రాబడుతుందని ఆయన కోరారు చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న వీధి దీపాల నిర్వహణకు ప్రతిరోజు 50 వేల రూపాయలు విద్యుత్ ఛార్జింగ్ అవుతున్నాయని నెలకు 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు విద్యుత్తు చార్జీలు ఆదా చేయడం కోసం రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 6 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని దీనివలన మున్సిపాలిటీలో చెల్లించే ప్రతినెల 15 లక్షల రూపాయలు ఆధా కావడం జరిగిందన్నారు ఈ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు అంతేగాక వార్డు పరిధిలో ఇదివరకే టెండర్లు పిలిచిన అన్ని పనులను ఎలక్షన్ కోడ్ వచ్చేలోగా పూర్తి చేయడం జరుగుతుందని ప్రజలు అడిగిన అన్ని సమస్యలు పరిష్కారం చేశామని రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా వైయస్సార్ పార్టీ తరఫున అండగా నిలబడాలని కోరుతున్నామన్నారు కౌన్సిలర్లంతా ఇప్పటినుండే మున్సిపల్ పరిధిలో వార్డులలో మనం చేసిన అభివృద్ధి పనులను ప్రజలు ఇంటింటా వివరించాలని తద్వారా ఈ రాబోయే ఎన్నికల్లో మంచి మెజార్టీని రాష్ట్ర మంత్రి రామచంద్రారెడ్డికి ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తెలిపిన అన్ని అంశాలను నమోదు చేసుకోవడం జరిగిందని వాటన్నిటికీ వచ్చే సమావేశంలోగా పరిష్కారం చేయడం జరుగుతుందని సభ్యులు కామ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కొండవీటి నాగేంద్ర లలిత కుమారి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.39 లక్షలతో ఖబరస్తాన్ ఆధునీకరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివి మహాల్ రోడ్డు వద్ద గల ముస్లింల శ్మశానవాటిక ఖబరస్తాన్ లో ఆధునికరించిన అనంతరం గురువారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, కమిషనర్ అదితి సింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు తగిన ప్రాధాన్యత వైసిపి ప్రభుత్వంలోనే కనబడుతున్నదన్నారు. రానున్న కాలంలో ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ 39 లక్షలతో వివి మహాల్ రోడ్డు వద్ద గల ముస్లింల శ్మశానవాటికలో అవసరమైన షెడ్డును, కాంపౌండ్ గోడలు నిర్మించడం, ఆర్చ్‌తో కూడిన షెడ్డును, ఫెవర్స్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, మునిసిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్, ఖాదర్ భాష, కార్పొరేటర్ నరేంద్ర, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు హాజి ఫరీద్, మౌలనా ఇబ్రహీమ్ హాస్మీ, ముస్తీ సమీవుల్లా, ఏటిజే మాలిక్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చోటూ బాయ్, చానూ బాయ్, దినేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బసవయ్యపాళెంకు చెందిన పలువురు వైసీపీ నేతలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కమల్ కుమార్ ఆధ్వర్యంలో వీరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన వారిలో మాజీ డీలర్ నాధముని, వైస్ ప్రెసిడంట్ చెంగయ్య, మెంబెర్స్ కుమార్, దాము, శివ, సాంబయ్య, బాల, చిన్న, రామ య్య వారి మిత్ర బృందం సుమారు వంద మంది ఉన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు చెప్పారు.

మహిళ అభివృద్ధే...దేశ అభివృద్ధి

విశాలాంధ్ర-తిరుపతి : స్థానిక యాదవ్ కాలనీ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సమాక్య జిల్లా కార్యదర్శి బి.న దియా మాట్లాడుతూ మహిళలు సగం బాధగా ఉండి, సగం సంతోషంగా ఉంటే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కాలేరు, ప్రస్తుతం మహిళ అంటే ఇంటి పనికి, వంట పనికి,పరిమితం అవుతోందని అలా కాకుండా అన్ని రంగాల్లో ముందుకు రావాలి, పిల్లలని బాగా పెంచాలంటే తల్లి బాధ్యతగా మేలగాలి,మొగపిల్లోడికి పనులు చెప్పకూడదు, ఆడ పిల్లలే పని చేయాలనే వ్యవస్థ నుంచి బయట రావాలిని పిల్లల్ని చదివించాలి. మనకంటే ఉన్నత స్థాయిలో ఉండేలా చూసుకోవాలి, చిన్న వయసులో పెళ్లి చేసే వ్యవస్తను మార్చాలన్నారు. ఆడవాళ్లు విమానాలు నడుపుతూ, అంతరిక్షం లోకి వెళ్లి వస్తున్నారు .కానీ ఇంకా కొన్ని కుటుంబాల్లో ఆడబిడ్డని పంపించాలంటే భయం, రాజకీయ వ్యవస్తలో మహిళలు ముఖ్యంగా చాలా వెనుకుపడి వున్నారన్నారు. పదవులు ఏమో మహిళలకు అధికారాలు మగవాళ్ళకి ఉండటం రాజకీయ వ్యవస్థలో మంచిది కాదన్నారు. సెల్ ఫోన్స్ వల్ల కావలసినంత జ్ఞానం పొందొచ్చు అంతే నాశనం చేసే చేడు వ్యవస్థ ఉందన్నారు. మహిళకు రక్షణ కల్పించే సోషల్ ఆప్‌లను గురించి అవగాహన తెలుసుకోవాలి,మహిళలు అన్ని రకాల ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలన్నారు. గ్యాస్ ధరలు, పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు ,జిఎస్టి పేరుతో ప్రజలను మోసగిస్తూ మద్యాన్ని విపరీతంగా అమ్ముతున్నారని కచ్చితంగా మద్య నిషేధం జరిగే వరకు కూడా మహిళలందరూ పోరాడే తీరుతామని సూచించారు. మన ఓటుకు ఉన్న విలువ గురించి తెలియజేస్తూ ఓటుని ఒక్కసారి అమ్ముకుంటే జీవితాంతం వారిని భరించాల్సి వస్తుందని ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్త్రీలపై వస్తున్న అశ్లీల సినిమాలు గురించి మహిళలను ఆట బొమ్మగా మార్చుతున్నారని ఆ విషయంపై ఖచ్చితంగా మహిళలందరూ కూడా ఉద్యమించాలని తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది .అధ్యక్షులుగా ఝాన్సీ రాణి, ఉపాధ్యక్షులు గా భాను, షాహినా, పర్వీన్ లను కార్యదర్శిగా ఎస్ .ముబినా సహాయ కార్యదర్శిగా మంజుల, చందన, సులోచన ,కోశాధికారిగా జి.నూం జ్హాన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నగర కార్యదర్శి మంజుల ఏఐటీయూసీ నాయకులు అల్లబక్షు, దాము రాజు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో చుక్కలతో

పోలియో వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చు

విశాలాంధ్ర- సత్యవేదు: ఐదేళ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం వల్ల పోలియో వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్ఎస్ వైద్యులు డాక్టర్ మురలీకృష్ణ చెప్పారు.మార్చి మూడవ తేదీన పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమ నిర్వహణపై గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఎం ఎంఎల్ హెచ్పిలు, ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ మార్చి మూడవ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఇందుకోసం ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో సమిష్టిగా పని చేయాలన్నారు.జీరో నుంచి ఐదేండ్లు వయసున్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. ఇందులో భాగంగానే తొలి రోజు ఆయా పోలియో చుక్కల కేంద్రాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు.రెండో రోజు మార్చి నాలుగవ తేదీన ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసి టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు.తదనంతరం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో మార్చి మూడవ తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దాసుకుపం పిహెచ్సి ఎంపి హెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి,ఫార్మసిస్ట్ భార్గవి,హెడ్ నర్సులు పార్వతి,వనజ, పలువురు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 13న వాచీలు, మొబైల్ ఫోన్లు ఈ-వేలం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలు మరియు మొబైల్ ఫోన్లను మార్చి 13న రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ-వేలం వేయనున్నారు. ఇందులో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్, ర్యాడో కంపెనీల వాచీలున్నాయి. ఆదేవిధంగా ఐ ఫోన్లు, వివో, నోకియా, కార్బన్, శామ్సంగ్, మోటోరోలా, ఒప్పో కంపెనీల మొబైల్ ఫోన్లు వున్నాయి.కొత్తవి /ఉపయోగించిన/ పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 23 లాట్లు, మొబైల్ ఫోన్లు 27 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ www.tirumala.org లేదా రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్ www.konugolu.ap.gov.in ను సంప్రదించగలరు.

నేటి నుంచి నిఘా నీడలో

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేదు: ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటి (నేటి) నుంచి ప్రారంభం ప్రారంభం కానున్నాయి.ఇందులో భాగంగా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.దీంతోపాటు సీసీ కెమెరాల నిఘానిడలో ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు సంబంధిత పరీక్షల చీఫ్, ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి చెప్పారు.ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న 13 గదులతో పాటు ఆఫీసు కార్యాలయం కూడా సీసీ కెమెరాల నిఘా పరిధిలోకి తెచ్చామన్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్ పరీక్షలకు సంబంధించి 588 మంచి విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు ఆయన చెప్పారు.ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 283 మంది,రెండవ సంవత్సరం విద్యార్థులు 305 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. తొలి రోజు తెలుగు,తమిళం ,హిందీ,ఉరుదు వంటి పరీక్షలు జరగనున్నాయి.ఎలాంటిమాస్ కాఫింగుకు తావుఇవ్వకుండా పగడ్బందీగా ఇంటర్ పరీక్ష నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి స్పష్టం చేశారు. పరీక్షలు రాసే ప్రతి గదిలోను లైట్లు,ఫ్యాను,తాగునీటి వసతి కల్పించడం జరిగిందన్నారు.దీంతోపాటు కళాశాల ప్రాంగణంలో 144 సెక్షన్ ఆమలలో ఉంటుందన్నారు.పరీక్షల సమయానికి పోలీసు భద్రత కూడా ఏర్పాటు చేశారు.ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటలకు కొనసాగుతుంది.పరీక్షలు రాసే విద్యార్థులందరూ అర్ధగంటకు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. మార్చి ఒకటి నుంచి 15 వరకు ఇక్కడ ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి.ఇంటర్ పరీక్షలకు డిపార్ట్మెంట్ అధికారిగా జాకీర్ హుస్సేన్ వ్యవహరిస్తారు.ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరపడానికి అన్ని చర్యలు చేపట్టారు.

అభివృద్ధి - సంక్షేమంతో ముందుకే

- ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన లక్ష్యం అభివృద్ధి - సంక్షేమంతో ముందుకే వెళ్ళడం తెలుసని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి స్పష్టంచేశారు. 46 డివిజన్ స్థానిక మహిళలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో గురువారం పాల్గొన్నారు. గత నాయకులు రాజకీయ అవసరాల కోసం జీవకోన అభివృద్ధిని గాలికి వదిలేశారు, కానీ తాము అధికారంలోకి వచ్చాక జీవకోన రూపురేఖలు మార్చాం అన్నారు. గతంలో మీరు ప్రయాణించే రోడ్లు ఇరుకాటి సంధులతో ఇబ్బందికరంగా ఉండేవి, ఇప్పుడు విస్తరణ చేపట్టి సీసీ రోడ్లు నిర్మించాం, దీంతో ట్రాఫిక్ సమస్యలు తీరాయి అన్నారు. అలాగే ప్రజలకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాం, నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాం, కేవలం రెండున్నర సంత్సరాల కాలంలోనే 18మాస్టర్ ప్లాన్ రోడ్లు, 7ఫ్రీ లెఫ్ట్‌లు, 5స్లిప్ వేలను వేసి నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చాం, భవిష్యత్తులో మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించనున్నాం అని పేర్కొన్నారు. ఇక జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయి, ముఖ్యంగా మహిళల కోసం వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యాకానుక, వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా వంటి పథకాలు తీసుకొచ్చారని చెప్పారు. ఇవే కాకుండా జగనన్న మహిళా మార్ట్‌లు తీసుకొచ్చి ఆర్థికంగా భరోసా అందిస్తున్నారు. ఇటు అభివృద్ధి.. అటు సంక్షేమం ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నానని అభినయ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం పార్టీని గెలిపించండి: బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర -తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం చోడవరం, శేషమనాయుడుకండ్రిగ, పెన్నలపాడులో గురువారం 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు గాలి చలపతి నాయుడు, మునిరాజానాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, జడ్పీటీసీ భర్త మునిరత్నం, ప్రతాప్ రెడ్డి, మురళి, గ్రామ నాయకులు చంద్రారెడ్డి, మండల బీసీ నాయకులు సురేంద్ర యాదవ్, మునిరాజా, తాతయ్య, గురునాథం, యర్రయ్య, వెంకటయ్య, దన, చెంచురామిరెడ్డి, విజయ్‌నాయుడు, ప్రభాకర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, రామానాయుడు, భార్గవ్, ప్రకాష్, ప్రసాద్, పరశురామ్, రాజేష్, నరేంద్ర, బాల మురళి, పెంచులయ్య, ప్రసాద్, నాగేంద్ర, వాసు, వెంకటయ్య, శేఖర్, శీనా, నాగమ్మ, రవీంద్ర, వెంకటేష్ నాయుడు, భార్గవ్, ప్రకాష్, ప్రసాద్, పరశురామ్, రాజేష్, నరేంద్ర, బాల మురళి, పెంచులయ్య, ప్రసాద్, నాగేంద్ర, వాసు, వెంకటయ్య, శేఖర్, శ్రీనివాసులు, నాగమ్మ, రవీంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంట చెరువును సంరక్షిస్తా

ప్రాణం పోయేంతవరకూ పోరాటం చేస్తా : బడి సుధాయాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, పుదిపట్లలో రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ తుమ్మలగుంట చెరువును సంరక్షించాలని ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధీనంలో ఉన్న తుమ్మలగుంట చెరువును రక్షించాలని తన అనుచరులతో కలిసి పుదిపట్ల(చెర్లోపల్లి సర్కిల్) లో ఆమరణ నిరహార దీక్షకు దిగారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ.100 కోట్లు తుడా నిధులు వెచ్చించి ఆధునీకరణ పేరుతో చెరువును సర్వ నాశనం చేశారని ఆరోపించారు.కాంట్రాక్టు పనులు కూడా తన కుమారుడుకి అప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా చెరువు అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోవాలని కోరినా రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులు నిద్రపోతున్నారని మండిపడ్డారు.చెరువును రక్షించండి.. నీటిని మళ్లించండి అంటూ నినాదాలు చేశారు.చెరువును సర్వే చేసి బఫర్ జోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దీక్షను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించగా శాంతియుతంగా దీక్ష చేస్తున్నామన్న బడి సుధాయాదవ్ తెలిపారు.తుమ్మలగుంట చెరువు రక్షణ కోసం ప్రాణ త్యాగానికి సిద్దమం టున్నారు. దీక్షను అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు.. తుమ్మలగుంట చెరువు కోసం బడి సుధాయాదవ్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్షను అడ్డుకునేందుకు అధికార పార్టీ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని బడి సుధాయాదవ్ ఆరోపించారు.దీక్షకు అనుమతులు లేవంటూ పోలీసులను పంపి అడ్డుకునే ప్రయత్నం చేశారు .ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా దీక్షను చేపడితే అడ్డుకోవటం ఏమిటని ప్రశ్నించడంతో పోలీసులు వెనుదిరిగారు.ఎమ్మెల్యే బండారం బట్టబయలు అవుతుందన్న భయంతో సర్పంచ్ అయిన బడి సుధాయాదవ్ పై పంచాయితీలో కొందరు మహిళలు చేత అసత్య ఆరోపణలు చేయిస్తూ ఫిర్యాదు చేయించే ప్రయత్నం చేశారు.అయితే తమ చేత బలవంతంగా ఫిర్యాదు చేయిస్తున్నారని మహిళలు వాపోయారు.బడి సుధాయాదవ్ ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డారు .ధైర్యం ఉంటే ఎదురుగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయటం సిగ్గు చేటన్నారు.తుడాలో అవినీతి తిమింగలం... ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా తూడాలో రికార్డు స్థాయిలో అవినీతి జరిగిందని,జరుగుతూనే ఉందని బడి సుధాయాదవ్ ఆరోపించారు.సంబంధిత అధికారులు విచారణ చేపడితే భారీ స్కాం బట్టబయలవుతుందని చెప్పారు.పూర్తి ఆధారాలు సేకరిస్తున్నాను.త్వరలో ఎమ్మెల్యే బాగోతం బట్టబయలు చెస్తానన్నారు.తుమ్మలగుంట చెరువు సంరక్షణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని బడి సుధాయాదవ్ స్పష్టం చేశారు.

వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - చంద్రగిరి:శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం 8.40 నుండి 9 గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి మరియు సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి తపనపడే

తెలుగుదేశం పార్టీని గెలిపించండి

మినీ మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరిస్తున్న పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: వైకాపా పాలనలో అన్ని రంగాలలో చిన్న భిన్నమైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో తపన పడుతున్న తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ తెలిపారు. మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్న పులివర్తి వినీల్ గురువారం చంద్రగిరి మండలం, రామిరెడ్డిపల్లి పంచాయితీలో బందార్లపల్లి గ్రామం రాములవారి గుడి వద్ద "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినీల్ కు జనసేన, టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరిస్తూ ప్రజల మన్ననలు పొందారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. 2019వ సంవత్సరంలో దురదృష్టవశాత్తు ఓడిపోయినప్పటికీ గత పది సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో భాగస్వామ్యమవుతూ పాలు పంచుకుంటున్న పులివర్తి నాని ఈ పర్యాయం ఎలాగైనా గెలిపించుకుంటామని పల్లె ప్రజలు భరోసా ఇచ్చారు. పులివర్తి నాని అవినీతికి తావివ్వకుండా ప్రజాస్వామ్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తారని ఆ నమ్మకంతోనే తాము రానున్న ఎన్నికల్లో గెలిపించుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెట్ల దారి "టాప్" లేపేసారు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారుల తీరుపై ఎన్ని విమర్శలు, ఆరోపణలు వచ్చినా ఏమాత్రం పట్టించుకోరు. వీఐపీల కోసం అంటూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడవ దారిగా ఉన్న తిరుమంజనం గోపురం మెట్లపై పలకలు పరచడం వివాదంగా మారింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అయినా పట్టించుకోకుండా పలకలను ఏర్పాటు చేశారు. మెట్లపై ఉన్న టాప్ ను తీసేసారు. చెక్కతో ఏర్పాటు చేస్తున్న మెట్లు తాత్కాలికమని శివరాత్రి బ్రహ్మోత్సవాల తర్వాత వాటిని తొలగిస్తామని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు తారక శ్రీనివాసులు తెలిపారు. అయితే పందిరి లాగా నీడనిచ్చే టాపును ఎందుకు తీసేసారో..? దేవస్థానం నిధులు వృధాగా ఖర్చు చేస్తున్నారని భక్తులు గోలపెడుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

వాలంటీర్లకు ఘన సత్కారం

విశాలాంధ్ర -పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లకు మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఎంపీడీవో వెంగ మునిరెడ్డి సేవా మిత్ర సేవా రత్న సేవా వజ్ర పుష్కారాలతో గురువారం రోజున ఘనంగా సత్కారం చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరువ చేస్తూ ప్రజా సమస్యలే వారి సమస్యలుగా భావిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కారం కోసం పనిచేస్తూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న వాలంటీర్లను గౌరవంగా సన్మానించుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పై సత్కారాలతో వారిని సన్మానించడం జరిగిందన్నారు వారు చేస్తున్న పనితీరును బట్టి వారికి సత్కారాలు చేస్తూ మరింత ఉత్తమంగా పనిచేయడానికి వారిని ప్రోత్సహించడం జరుగుతున్నది అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి నాయకులు జయరామిరెడ్డి వైస్ ఎంపీపీలు ప్రభాకర్ నాయక్ కోమ్మరి రమణ సర్పంచులు ఎంపీటీసీలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో నూతన గదికి భూమి పూజ

విశాలాంధ్ర - తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రాంబట్లపల్లిలో నూతనంగా నిర్మించిన సాయిబాబా మందిరం ముందు భాగంలో గది నిర్మించడం కోసం గురువారం భూమి పూజ చేశారు. ఆలయ ధర్మకర్త, తొట్టంబేడు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కలవగుంట మహదేవరెడ్డి, ఆయన కుమారుడు కలవగుంట భరత్ రెడ్డి కలసి సొంత నిధులతో ఈ గదిని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నరసిం హులు, బాలు, గోపి, శీనయ్య, మహేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, పవన్, రమేష్ మేస్త్రీ ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుపడితే వివరాలు తెలపండి

చంద్రగిరి పోలీసుల విన్నపం

విశాలాంధ్ర - చంద్రగిరి: పైన కనబరిచిన గుర్తు తెలియని మగ మనిషి, వయస్సు సుమారు (35-40) సం.లు మధ్య ఉన్నారు. ఇతను చంద్రగిరి మండలం, నరసింగాపురం ప్రభుత్వ మద్యం దుకాణాము వద్ద బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో చనిపోయి ఉన్నాడు, ఆరోగ్యం సరిలేక లేదా మరి ఏ ఇతర కారణాలు వల్ల కానీ చనిపోయి ఉండవచ్చు, ఊరు పేరు తెలియదు. ఇతనిని గుర్తించి తెలిసిన వారు చంద్రగిరి పోలీసులకు వివరాలు తెలియ తెలియపరచగలరని చంద్రగిరి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్ఆర్సీపీలోకి టీడీపీ శ్రేణులు చేరిక

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలోకి టీడీపీ శ్రేణుల వలసలు వెల్లువెత్తాయి. చిన్నగొట్టిగల్లు మండలం చట్టేవారిపాలెంకు చెందిన 8 కుటుంబాల సభ్యులు వైఎస్ఆర్సీపీలో చేరారు.గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి పార్టీ కప్పి వైఎస్ఆర్సీపీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ పాలన, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆత్మీయతకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం,ప్రతి పల్లె ప్రగతి పథంలో పయనిస్తు న్నాయని తెలిపారు.ప్రజలకు అన్ని రకాలుగా ఆదుకునే ప్రభుత్వం వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నామంటూ తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించు కుంటామని తెలియజేశారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో చంద్ర శేఖర్, ప్రసాద్ రెడ్డి, పొట్టిగానితోపు గ్రామంలో పొదిలి ముని కుమార్, బత్తల ప్రవీణ్, పొదిలి కృష్ణయ్య, శోభన్ బాబు, బత్తల చెంగల్రాయులు, పొదిలి లోకనాథం, పొదిలి రాజయ్య, శంకరయ్య, గిరి బాబు, బోయిని చంద్రబాబు, దేగజిమ్మ చెంగయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేంద్ర రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి, పొదిలి సుబ్రహ్మణ్యం, రాయి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పోలీస్ శాఖలో 5 మంది పోలీసు అధికారులు గురువారం పదవీ విరమణ పొందారు. వారిని స్థానిక పోలీసు అతిథి గృహంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించి, జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆత్మీయ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల వివరాలు: 1). వై. బాలకృష్ణ, సి.ఐ,2). వి.వి. సుబ్బ నాయుడు, ఎస్.ఐ, 3)ఎస్. ఆనంద, ఏ.ఎస్.ఐ,4) జి. నాగేశ్వర రావు, ఏ.ఆర్.ఎస్.ఐ., 5) పి.వి. వెంకటేశ్వర రావు, హెచ్.సి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మలిక గర్గ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అంటేనే నిత్యం ఒత్తిడితో కూడుకు న్న ఒక మహత్తర బాధ్యత. ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఎప్పుడెప్పుడు రిటైర్మెంట్ వస్తుందా అని ఎదురు చూస్తుంటాము. అది రానే వచ్చినప్పుడు కొంతమేర మానసిక ఘర్షణకు గురైనా పదవీ విరమణ తప్పదు కాబట్టి ఇది జరుగుతుంది అని అన్నారు. విధి నిర్వహణలో ప్రజాసేవ కోసం రకరకాలుగా ఎన్నో ఘర్షణలకు లోనై సమాజ సేవ కోసం అహర్నిశలు తమ కుటుంబాన్ని కూడా వదిలి సేవ చేశారు. మీ సేవలు మరువరానివి, మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు కూడా ధన్యవాదాలు. ముఖ్యంగా పోలీసుల పిల్లలు పండుగల సందర్భాలలో కూడా తమ తండ్రి తమతోపాటు లేడే అనే మానసిక సంఘర్షణకు గురి అయి ఉంటారు. ఈ పరిస్థితిని ఒక పోలీసు అధికారి కూతురిగా నేను కూడా భరించాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఏఎస్పీ వెంకటరావు, ఏవో కిషోర్ కుమార్, ఎస్బి డిఎస్పి భాస్కర్ రెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం కార్యదర్శి శంకర్ రెడ్డి, సభ్యులు మునిరత్నం, వెంకటేష్, బాలకృష్ణ యాదవ్, దయాళ్ పాల్గొన్నారు.

7వ రోజూ బీజేపీ "ప్రజా పోరు" యాత్ర

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపుమేరకు తిరుపతి బీజేపీ నేతలు చేపట్టిన "ప్రజా పోరు" యాత్ర 7వ రోజు గురువారం కూడా కొనసాగింది. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర నేత గుండాల గోపినాథ్ రెడ్డి నేతృత్వంలో నాయకులు ఇంటింటికీ వెళ్ళి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో తిరుపతి బీజేపీ సెంట్రల్ మండల అధ్యక్షులు పాటిబండ మురళి ఆధ్వర్యంలో, రైల్వే స్టేషన్ నేతాజీ రోడ్డు కూడలి వద్ద ఉదయం ప్రజాపోరు యాత్ర కార్యక్రమం మండల పార్టీ , జిల్లా రాష్ట్ర నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రజాపోరు యాత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు గుండాల గోపీనాథ్, పొనగంటి భాస్కర్, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు , వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, డాక్టర్ నరేష బాబు, గూండాల నాయక్, మల్లకుప్పం శేఖర్, సుబ్రమణ్యయం యాదవ్, శంకర్ యాదవ్, పాటిబండ మురళి, కవిత, కొండేటి ప్రేమ్ కుమార్, జయరామ్, సుబ్బు యాదవ్, విజయ్ కుమార్, జనార్ధన్ రెడ్డి, తంబూరి దేవరాజులు, ముని శంకర్, సూర్య ప్రకాష్, నందు, రవి ప్రసాద్, సుబ్రమణ్యయం రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభకు తరలిరండి



విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: తిరుపతి నగరం తారక రామ స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ సభకు ప్రజలు తరలి రావాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యానాయుడు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సచిన్ పైలట్, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరు అవుతారన్నారు. ఈ సభకు తిరుపతి జిల్లా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీవీ శేఖర్, వెంకట ముని, శివయ్య, నాగూరయ్య, గోపి, ఎల్లయ్య, శ్రీనివాసులు, రమణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

3నుంచి ముక్కంటి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 3 నుంచి 16వ తేదీ వరకు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 3న ఆదివారం సాయంత్రం 4 గంటలకు కన్నప్ప ధ్వజారోహణం, అంకురార్పణ... 4న సోమవారం (దేవ రాత్రి) ఉదయం 8.30 గం.లకు వెండి అంబారీ వాహన సేవ... మధ్యాహ్నం 12.30 గం.లకు స్వామి వారి ధ్వజారోహణం ప్రారంభం. రాత్రి 8 గం.లకు వెండి అంబారి సేవ...5న (భూత రాత్రి) మంగళవారం ఉదయం 9 గం.లకు సూర్యప్రభ చప్పర వాహన సేవ, రాత్రి 8 గం.లకు భూత శుక వాహన సేవ...6న (గాంధర్వరాత్రి) బుధవారం ఉదయం 9 గం.లకు హంస యాళి వాహన సేవ, రాత్రి 8 గం.లకు రావణ మయూర వాహన సేవ... 7 న (నాగ రాత్రి) గురువారం ఉదయం 9 గం.లకు హంస శుక వాహన సేవ, రాత్రి 8 గం. లకు శేష యాళి వాహన సేవ...8న (మహా శివరాత్రి) శుక్రవారం ఉదయం 10.30 గం.లకు ఇంద్ర విమానం చప్పర సేవ, రాత్రి 9.30 గంటలకు నంది సింహ వాహన సేవ...9న (బ్రహ్మ రాత్రి) శనివారం ఉదయం 11 గం.లకు రథోత్సవం, రాత్రి 8 గం.లకు తెప్పోత్సవం... 10న (స్కంద రాత్రి) ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, ఉదయం 9 గంటలకు అధికార నంది కామధేనువు వాహనం, రాత్రి 9. గం.లకు గజ సింహ వాహన సేవ...11 న (ఆనంద రాత్రి) సోమవారం ఉదయం 11 గం. లకు రుద్రాక్ష అంబారి వాహన సేవ, రాత్రి 7గం.లకు సభాపతి కళ్యాణం...12 న (ఋషి రాత్రి) మంగళవారం కైలాస గిరి ప్రదక్షిణ (కొండ చుట్టు) ఉదయం 7.15 గం.లకు ఐరావత అంబారి వాహన సేవ, రాత్రి అశ్వం సింహ వాహన సేవ ప్రారంభం...13న (దేవ రాత్రి) బుధవారం మధ్యాహ్నం 11.30 గం.లకు తీర్థవారి ధ్వజావరోహణం...14న గురువారం రాత్రి 8 గం.లకు పల్లకీ సేవ...15న (మోహ రాత్రి) శుక్రవారం రాత్రి 9 గం.లకు ఏకాంత సేవ...16న శనివారం ఉదయం 9.30 గంటలకు శాంతి అభిషేకంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- 437 మందికి ఉచిత సేవలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్థానిక తిలక్ రోడ్ లోని శ్రీ సాయిసుధా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత రెటీనా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మధుమేహం ఉన్న వారిలో డయాబెటిక్ రెటినోపతి అనే కంటి వ్యాధి వస్తుందని వివరించారు. ఇలాంటి వారికి రక్తంలో చక్కెర స్థాయి రెటినాలోని రక్తనాళాలను దెబ్బతీస్తుందని గుర్తు చేశారు. రెటీనా అనేది కంటి లోపల భాగంలో కాంతి సెన్సిటివ్ భాగం అని తెలిపారు. డయాబెటిక్ రెటినోపతి ప్రారంభ దశలో దృష్టి సాధారణంగా ప్రభావితం కాదన్నారు. రెటినోపతి అభివృద్ధి చెందుతున్నప్పుడు దృష్టి ప్రభావితం కావచ్చని తెలియజేశారు. చాలా కాలం పాటు నిర్లక్ష్యం వహిస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. డయాబెటిక్ ఉన్న వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలన్నారు. అదేవిధంగా మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకున్న ట్లయితే డయాబెటిక్ రెటినోపతి భారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది హిమబిందు,గీత,సునీత , మహేష్, ద్వారక పాల్గొన్నారు.

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 3నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ తిరుపతిలో రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయులు, రాజం పేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి గురువారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ఏఈవో ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కన్నడ సినీ నటుడు రిషబ్ శెట్టి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం కన్నడ సినీనటుడు రిషబ్ శెట్టి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. రిషబ్ శెట్టి మొదట కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కుక్కల దాడిలో 10 గొర్రెల మృత్యువాత

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని నంజంపేట గ్రామ పంచాయతీ కి చెందిన గొల్లపల్లి కి చెందిన రెడ్డెప్ప యాదవ్ తన జీవనాధారం కోసం గొర్రెలు మేపుకొని జీవించేవారు. ఈ క్రమంలో ప్రతిరోజు తన కున్న గొర్రెల ను పగలు అడవిలోకి మేతకు తీసుకుని వెళ్లి తిరిగి వాటిని తన ఇంటి ఆవరణలో గొర్రెల కోసం ఏర్పాటు చేసిన దొడ్డి లో బసకు ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి యథాతథంగా తన గొర్రెల ను గొర్రెల దొడ్డిలోఉంచి వెళ్లారు.అనంతరం ఉదయం నిద్రలేచి మేతకు వెళ్లాలని చూస్తే గాయ పడ్డ గొర్రెలు మరణించిన గొర్రెలు చూసి నిర్ఘాంత పోయానని రైతు వాపోయారు. దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ విధంగా వీధి కుక్కలు ,కోతులు గ్రామంలో విచ్చల విడిగా ఉన్నాయని వాటి బారిన పడి న బాధ పడుతున్న వారు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా అధికారులుస్పందించివాటినివారణకు,రక్షణకుచర్యలుతీసుకోవాలనిప్రజలుకోరుతున్నారు.

మిద్దెల హరికి ఆహ్వానం ఏదీ..?

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారుల తీరుపై ఎన్ని విమర్శలు వచ్చినా తమకు ఏమీ పట్టనట్లు వారు వ్యవహరిస్తున్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికల్లో శాసనమండలి సభ్యుల ఫోటోలు ముద్రించక పోవడం విమర్శలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఇపుడు మళ్లీ ఆలయ అధికారులు ప్రోటో కాల్ విస్మరించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి తిరుపతి కలెక్టరు లక్ష్మీశ నేతృత్వంలో గురువారం అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులను ఆహ్వానించి వారు సూచనలు, అభిప్రాయాలు తీసుకోవాలి. ఇది ఎంతో కాలంగా వస్తున్న ఆనవాయితీ. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ విధానానికి స్వస్తి చెప్పారు. ప్రముఖులు, రాజకీయ పార్టీల కథ పక్కన పెడితే... శ్రీకాళహస్తిలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి ఉన్నారు. ఈయన కూడా అధికార పార్టీ నేతే. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం మిద్దెల హరిని కలెక్టరు సమీక్షకు ఆహ్వానించాలి. అయితే ముక్కంటి ఆలయ అధికారులు ఈయన్ను విస్మరించారు. సమావేశానికి రావాలని కనీసం ఆహ్వానం కూడా పంపలేదు. ముక్కంటి ఆలయ అధికారులు ఇలా ఎందుకు చేశారో అర్థం కావడం లేదు. కలెక్టరు సమీక్షకు తనను ఆహ్వానించక పోవడంపై ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మిద్దెల హరి ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆలయ అధికారులు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

మహా శివరాత్రికి
ఆధ్యాత్మిక శోభ ఏది?

అధికార పార్టీకి చెందిన తోరణాలు, ఫ్లెక్సీలతో రాజకీయ ప్రచారం
శ్రీకాళహస్తి టిడిపి నాయకుల ఆవేదన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రపంచంలోని ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భక్తుల చేత పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆధ్యాత్మిక శోభ కనుమరుగు కావడం శోచనీయం అని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాజకీయ ప్రచారానికి దేవుడిని సైతం లెక్కచేయకుండా తమ పార్టీకి చెందిన తోరణాలు, ఫ్లెక్సీ బ్యానర్ లతో శ్రీకాళహస్తి పట్టణాన్ని కప్పేసిన అధికార వైసిపి నాయకత్వం తీరుతో మహాశివరాత్రి ఉత్సవాలకు పండుగ కళ తప్పిందని ఆరోపించారు. శివభక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శివ స్తుతి, శివ నామస్మరణ ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, పాలకులు తమతమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం దైవ చింతన ఉండవలసిన చోటు వ్యక్తి పూజకు దాసోహం అనడం భక్తుల మనోభావాలను దెబ్బ తీసిందని ఆరోపించారు. శ్రీకాళహస్తిలో వెలసి యున్న శ్రీజ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆధ్యాత్మిక చింతనను దెబ్బతీసే విధంగా ఉన్న రాజకీయ, రాజకీయేతర ఫ్లెక్సీలను, తోరణాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి పురపాలక సంఘం మరియు దేవస్థానం అధికారులను డిమాండ్ చేశారు. ఉత్సవర్లను ఊరేగించే వాహనాలను సిద్ధం చేయడంలో కూడా దేవస్థానం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చిత్ర చిత్రమైన రూపాలతో తయారు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, డాక్టర్ యం.ఉమేష్ రావు, యం.సుబ్బయ్య, నెమళ్ళూరు బుజ్జి, మునిరాజా యాదవ్, బీమాల భాస్కర్, మణి, రామచంద్రయ్య, గణేష్, ఉదయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు, అభివృద్ధి టిడిపికే సాధ్యం

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అతని అనుచరుల కళ్ళు ఆ భూములపై పడ్డాయి. ఇప్పటి కే ప్రభుత్వ భూము లు, వాగులు, వంక పోరంబోకు భూములను కబ్జా చేయడంతో ఏకంగా ప్రైవేట్ వ్యక్తుల భూములపై పడ్డారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని”, “బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్ర మంలో భాగంగా గురువారం ఆయన తిరుచానూరు పంచాయితీలో పర్యటించారు. పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి మేనిపె. స్టోలోని “సూపర్ సిక్స్” పథకాలను గురించి ప్రజలకు వివరించారు. భూములు ధరలు విపరీతంగా పెరగడంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కళ్ళు ప్రైవేట్ వ్యక్తుల భూములపై పడ్డాయని ఆరోపించారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా అమాయకులైన ప్రజల భూముల్లో అక్రమంగా చొరబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్టర్ డాక్యుమెంట్స్ ఉన్నా... దొంగ పత్రాలు సృష్టించి అవకతవకలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పులివర్తి నాని మండిపడ్డారు. చంద్రగిరిలో చెవిరెడ్డి రాజ్యాంగం నడుస్తోంది అధికారాలు సైతం ఎమ్మెల్యే కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిం చారు. రెవెన్యూ, పోలీసులు శాఖల అధికారులు ఎమ్మెల్యే సేవలో తరస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూమిని పోగొట్టుకున్న కొందరు ప్రైవేటు వ్యక్తులు పులివర్తి నాని కలిసినట్లు ఆయన తెలిపారు. విలువైన భూమిని కాజేసి వేరొక దగ్గర భూమిని ఇస్తానని భయభ్రాంతులకు గురిచేసి బాధిస్తున్నారని కొందరు ప్రైవేటు వ్యక్తులు పులివర్తి నాణ్యత మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన పులివర్తి నాని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములను ఆక్రమించుకున్న లాక్కున్న భూము లపై ప్రత్యేక అధికార బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పులివర్తి నాని భరోసా ఇచ్చారు. భూ బాధితులు పులివర్తి నాని గెలిస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని శ్రీ పద్మావతి అమ్మవారిని పులివర్తి నాని గెలిపించాలని కోరారు.వైసిపి దొంగలపై టిడిపి జనసేన కలసి ఉమ్మడి పోరాటం చేస్తుందని పులివర్తి నాని తెలిపారు. అంతేకాకుండా ఒకవైపు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు మరోవైపు రాష్ట్రా అభివృద్ధికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకుని ఉన్నారని రెండింటిని సమానంగా చూసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని ,ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలకు అద్భుత ఆదరణ లభిస్తుందని పులివర్తి నాని తెలిపారు.

ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పాకాల : విద్యార్థులు ఆర్థిక మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్ . సుభాష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహిద్దీన్ భాషా అధ్యక్షతన కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆర్ సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆర్థిక నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతూ పెట్టరేగిపోతున్నారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు మెలుకవలు నేర్పించారు . ఫైనాన్షియల్ లిట్రసి యొక్క ఆవశ్యకత దైనందిన జీవితంలో వాటి ఉపయోగాలు, ఆర్థిక సమస్యలు ,పరిష్కార మార్గాలు మొదలగు వాటిని గురించి వివరించారు. విద్యార్థి దశనుండే పొదుపు అలవాటు చేసుకున్నప్పుడే జీవితం సుఖమయంగా ఉంటుం దని విద్యార్థులకు సూచించారు. 70 మంది విద్యార్థులకు పజిల్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం అధ్యాపకులు మాసలామణి, బ్యాంకు అధికారులు ,సిపిఎల్ కౌన్సిలర్లు , అధ్యాపకులు , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వైష్ణవి దేవి ఆలయాన్ని సందర్శించిన శ్రీశైలం స్వామిజీ

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని పుదిపట్ల గ్రామం లో నూతనంగా గ్రామ పెద్దలు వినోద్ నిర్మించిన మాతా వైష్ణోవి దేవి ఆలయాన్ని శ్రీశైలం పూజశ్రీ ప్రతాప్ స్వామిజీ దర్శించుకున్నారు. ఈ సందర్బంగా గ్రామం లోని మహిళలు అమ్మవారికి పూజలు చేసి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. గ్రామ పెద్దలు అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేక అలంకరణలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలో పండుగ వాతావరణం లా మారింది. అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుప్రక్కల గ్రామస్తులు పోటెత్తారు. గ్రామ పెద్దలు భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెట్టారు.

తెలుగు పండిట్‌కు ఘన సన్మానంతో వీడ్కోలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: స్థానిక ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ అయిన దేవదానం పదవి విరమణ చెందడంతో ఉన్నత పాఠశాలలోనే ఆయనకు ఘన సన్మానం లభించింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి పలువురు ప్రసంగిస్తూ పదవీ విరమణ వయసుకే కానీ మనసుకు కాదన్నారు తెలుగు పండితుడు దేవదానం పాఠశాల విద్యాభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు ఎక్కడ ఏ సభ జరిగిన దేవదానం గాత్రం వినిపించేదని, ప్రార్థనలు ఘంటసాల పాటలు అవలీలగా పాడగల శక్తి దేవదానంకు ఉందని పలువురు కొని ఆడారు అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి ఈశ్వర్ రెడ్డి మురళి పాఠశాల తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టూరిజం కారిడార్గా కార్వేటినగరం రాణీ మహల్కు
ఆధునిక అందాలు : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం: సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన చారిత్రక కట్టడాలను పూర్వ వైభవం తీసుకొచ్చి కార్వేటినగరాన్ని టూరిజం కారిడార్గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గత 9వందల సంవత్సరాల క్రితం కార్వేటినగరం సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన భవనాలకు గొప్పచరిత్ర ఉందన్నారు. అయితే గతంలో ఏ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక స్థానిక ఎంపీపీ లతబాలాజీ,సర్పంచ్ ధనంజయవర్మ శిథిలావస్థకు చేరుకున్న రాణిమహల్కు పూర్వ వైభవం తీసుకు రావాలని, కార్వేటినగరం చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాలని పట్టుపట్టడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి ఆర్కాలజిస్టువారికి స్వాధీనం చేయడంతో పాటు అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీఇచ్చారన్నారు. సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన ఈ భవనాన్ని ఆనాటి రాజులు ప్రభుత్వానికి స్వాధీనం చేయడంతో సుమారు 75 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలుగా వినియోగిం చుకున్నారని తెలిపారు. నేను ఈ మండలానికి చెందిన వాడను సంస్థానాధీశుల కాలం నాటి భవనాలకు పూర్వవైభవం తీసుకొచ్చి నా రుణం తీర్చుకుంటానని అన్నారు. అదే సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన వేణుగోపాలస్వామి ఆలయం, స్కంధపుష్కరిణీ తో పాటు నియోజకవర్గంలోని ఆళత్తూరులో వెలసి ఉన్న పరద వెంకటేశ్వస్వామి కొటార్వేడు గ్రామంలో వెలసి ఉన్న అగస్థీశ్వరస్వామి ఆలయం, పెనుమూరులో కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం, పాలసముద్రం మండలంలో మఠవలంలో వెలసి ఉన్న గోవర్ధనేశ్వర స్వామి ఆలయాలను టూరిజంలో ఆలయాల దర్శనార్థం బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామం అభివృద్ధే కాకుండా రాజుల ఆకాంక్షను నెరవేర్చినట్టవుతుందన్నారు. రాణీమహల్ ను ఆధునీకరణకు సహకరించిన మంత్రులు కన్నబాబు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్రెడ్డి.ఆర్కేరోజా, రాష్ట్ర విద్యా కార్యాదర్శి ప్రవీణ్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్లకు కృతజ్ఞనతలు తెలిపారు. -త్వరిత గతిని పూర్తి చేస్తాం సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు, డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో చేపట్టనున్న రాజీ మహల్ ఆధునీకరణ పనులను నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేస్తానని టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్ అన్నారు. రాజీ మహల్ను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆధునీకరణకు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని, మార్చి మొదటి వారంలో భవనం ఆధునీకరణకు భూమి పూజ చేబట్టడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణం అనంతరం రాణీమహల్ మ్యూజియంగా మార్చి నగరాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో భాగంగా కార్వేటినగరం చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్న సీఎం జగనన్నకు, డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గ్రామస్తులు కృతజ్ఞలు తెలిపారు. అలాగే ఎంపీపీ అత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ స్థానిక నాయకులు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్ ను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్కాలజిస్టు అడ్మినిస్ట్రేషన్ అధికారి అపర్ణ, డీఈ శ్రీనివాసులు, ఏడీ పవన్కుమార్. ఎంఈవోలు విజయకుమార్, మనోజ్కుమార్, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ విజయులురెడ్డి, హెచ్ఎం కోటేశ్వరావు, శేషాద్రి, పలువురు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ దర్శనం చేసుకున్న పెద్దిరెడ్డి కవితమ్మ

విశాలాంధ్ర-చౌడేపల్లి : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ దర్శించుకున్నారు ఆమెను చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం కుంకుమార్చనలో పాల్గొన్నారు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు మెమొంటోలతో సత్కరించారు రాజంపేట చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని ఆమినిగుంట పంచాయతీ కడియాల కుంట వద్ద చౌడేపల్లి నుండి తిరుపతి వైపు వెళ్తున్న రెండు కార్లు ఢీ కొన్నాయి.రెండు వాహనాలు గురువారం ఉదయం 9.30 నిమిషాలకు ఒకదాని తర్వాత ఒకటి ముందు,వెనక వెళున్నాయి.కడియాల కుంట వద్ద చెరువు మలుపు లో ఉన్న స్పీడ్ బ్రేకర్ ను గమనించిన హెూండా కారు నెంబర్ కే.ఎ.05 యం.యల్ 1900 డ్రైవర్ సడన్ బ్రేకు వేయగానే వెనకాలే వస్తున్న గ్లైలో కారు నెంబర్ ఏ.పి.03బి.హెచ్.3366 కారు వెనక నుండి హెూండా కారును ఢీ కొట్టింది.ఈ ప్రమాదం లో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.ఐతే హెూండా కారు డిక్కి నుజ్జై లోపలకు వెళ్ళింది.ఈ ప్రమాదం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు.

మండల అభివృద్ధికై టీడీపీకి ఓటెయ్యండి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండల అభివృద్ధికై రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పాకాల మండ లంలోని గాదంకి గ్రామపంచాయతీలో ధనలక్ష్మి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లను గురించి వివరి ంచారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

300 రోజులుగా దిగ్విజయంగా అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన పలమనేర్ పట్టణంలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్ 300 రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతోంది. ఆ మేరకు గురువారంతో అన్నా క్యాంటీన్ ప్రారంభించి 300 రోజులు పూర్తయ్యాయి. గత ప్రభుత్వంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నా క్యాంటీన్ను ఏర్పాటు చేయగా వైకాపా ప్రభుత్వం వచ్చాక అన్న క్యాంటీన్ నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే. దీంతో పేదల ఆకలి తీర్చేందుకు మాజీ మంత్రి అమర్నాథరెడ్డి తన సొంత నిధులతో అన్నా క్యాంటీన్ పునః ప్రారంభించారు. ఇలా ఉండగా ఆయనకు మద్దతుగా పలువురు స్థానికులు సైతం స్వచ్ఛందంగా ముందుకొచ్చి విశేషమైన రోజులలో అన్నా క్యాంటీన్ సహకారానికి తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత మూడువందల రోజులుగా పలమనేరులో అన్నా క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు ఆకలి తీర్చే అక్షయపాత్రల రాణిస్తోంది. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తిరుమల ఎస్వీ ప్రాథమిక పాఠశాలకు జాతీయస్థాయి గుర్తింపు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం - ముంబయికి చెందిన సింఘానియా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుమల ఎస్వీ ప్రాథమిక పాఠశాలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఆధ్యాత్మిక విద్యా విధానంలో దేశంలోనే మొదటి ర్యాంక్ సాధించి బేష్ అనిపించుకుంది. ఈ మేరకు సింఘానియా ట్రస్ట్ ఇంచార్జ్ రేవతి శ్రీనివాస్ గురువారం తిరుమలలో టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో రేవతి శ్రీనివాస్ ను అభినందించారు.

మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో దరఖాస్తులు

విశాలాంధ్ర - సదుం : సదుం మండలంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో 2024/25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు ప్రవేశించు టకు దరఖాస్తులు వదలడం జరిగింది. 2024/25 విద్యా సంవత్స రానికి గాను అర్హులైన విద్యార్థుల నుండి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశించుటకు ఆన్లైన్ ద్వారా 01-03-2024వ తేదీ నుండి 31-03-2024 తేదీ వరకు mjpapbewreis.apefss.iఅ వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోగలరు 5 తరగతి ప్రత్యేక పరీక్ష తేదీ 27-04-2024 సమయం 10.00 నుండి 12.00 వరకు ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష తేదీ 13-04-2024 సమయం 10.00నుండి 12:30 కు పరీక్షలు పెట్టడం జరుగుతుంది. ఏదైనా సమాచారం కొరకు వెబ్సైట్ నందు లభించును.

జాతీయ లోక్ అదాలత్ మార్చి 9 నుండి మార్చి 16కు వాయిదా న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు

విశాలాంధ్ర- పలమనేరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు, పలమనేరు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు ఛైర్మన్ పగడాల శ్రీనివాసరావు ఈనెల మార్చి 9న జరుగు జాతీయ లోక్ అదాలత్ ను మార్చి 16వ తేదీకి వాయిదా వేయడం జరిగినది అని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ ,క్రిమినల్ , బ్యాంకు మరియు బిఎస్ఎన్ఎల్ పెండింగు, ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించబడుతుందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కి న్యాయవాదులు, పోలీసు, బ్యాంకు, కక్షిదారులు అందరూ సహకరించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులలో రాజీ పడితే ఇరు పార్టీలు గెలిచినట్లే అని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని మరియు లోక్ అదాలత్ అవార్డు అప్పీలు లేని అంతిమ తీర్పు అని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జ్, ఛైర్మన్ పగడాల శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వానికి అవకాశం కల్పించండి

విశాలాంధ్ర - గూడూరు : ఆల్ ఇండియా యునైటెడ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవిరాఘవేంద్ర కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వానికి నమోదు చేసుకున్నారు. గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయడం కోసం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో తన అభ్యర్థత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చరవాణిలో మాట్లాడుతూ జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అవసరం ఎంతైనా ఉందన్నారు.

రాజకీయ వత్తిళ్లు.. దళితుల పక్షాన నోరు మెదపని పెదవులు

పట్టించుకోని అధికారులు..న్యాయం చేయాలని దళిత బాధితులు మొర

విశాలాంధ్ర - పలమనేరు : వైసీపీ ప్రభుత్వంలో అధికారులు ప్రజా సమస్యల కంటే రాజకీయ నాయకుల ఒత్తిళ్లకి లొంగి తాము ప్రజాస్వాములు జీతం గా తీసుకుంటున్నామని మరిచి ప్రజా సమస్యలను ఖాతర చేయకుండా రాజకీయ నాయకులకు భయపడే పేదలకు అన్యాయం చేస్తున్నారని భావననెలకొంది. ఈ నేపథంలో చిత్తూరు జిల్లా పలమనేరునియోజకవర్గం పలమనేరు రూరల్ మండలం, మేజర్ పంచాయతీ కొలమాసన పల్లి గ్రామ పరిధిలోని మాదిగ బండ గ్రామానికి చెందిన ఓ దళిత కుటుంబం, గురువారం దారి సమస్యపై రెవిన్యూ అధికారులు చేతులెత్తేయడంతో సరాసరి పోలీసులు ఆశ్రయించారు.. బాధితులు శ్యామలమ్మ, మునిరాజు కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, గతంలో మా పొలంలో క్షేత్ర పరచడానికి రాకపోకలకు దారి ఉండేది, నేడు మా పొలంలో చెరుకు తోట వేసాము, గానుగ ఆడడానికి మా పొలం కు వెళ్లడానికి ఈ దారిని వెళ్ళవద్దని, ఇదే గ్రామానికి చెందిన వెంకటేశు, దామోదరం రెడ్డి హరినాథ్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, గంగులప్ప, సుబ్రహ్మణ్యంలో, గత ఐదు నెలలుగా, మా పొలంలోనికి వెళ్లని కుండ దారికి అడ్డంగా, వచ్చి దౌర్జన్యానికి పాల్పడుతున్నారు అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని బాధితులు శ్యామలమ్మ స్థానిక విలేకరుల ఎదుట ఆవేదన వెల్లగక్కారు. చేతికొచ్చిన పంట చెరుకు నేడు, దారి లేని కారణంగా పొలంలోకి వెళ్ళలేకుండా, దళితులమని, మా అభివృద్ధిని అడ్డుకున్నారు . హేళనగా మాట్లాడుతూ అవమానకరంగా మాట్లాడుతున్నారని బాధితులు వాపోయారు. ఈ విషయమై, సమస్య పరిష్కరించాలని, స్పందన కార్యక్రమం ద్వారా కలెక్టర్కు అర్జీ పెట్టినాము, రెవిన్యూ అధికారులు స్పందిం చలేదు, తాసిల్దారు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో, ఇన్స్పెక్టర్కు ఈ విషయమై వివరించుకున్న, పట్టించుకోలేదని బాధితులు కన్నీళ్లు పెట్టుకున్నారు, గ్రామంలో స్థానికంగా అధికార పార్టీ రాజకీయ నాయకులు అండదండలతో సంబంధిత దారి సమస్యకై రాకలాడుతుంటే, సాయం చేస్తూ మమ్ములను దూరపరుస్తున్నారని, రెవిన్యూ సమస్యలను పరిష్కరించాల్సిన రెవిన్యూ అధికారులు పోలీస్ స్టేషన్కు పొమ్మనడం కాలయాపన కాకుండా దారిసమస్య ఎప్పుడు పరిష్కరిస్తారో నని వారు మిగులు ఆవేదన చెందారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు పై, అధికారులు ఇప్పటికైనా స్పందించి, దారి సమస్యకు అడ్డంగా మారిన వారిపై, కఠిన చర్యలు తీసుకొని దారి సమస్య పరిష్కరించాలని బాధ్యత కోరుతున్నారు.

టీడీపీతోనే కాపుల అభివృద్ధి సాధ్యం ..బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే కాపుల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని తన స్వగృహంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం కాపు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీకాళహస్తిలో కాపులను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత బొజ్జల గోపాల కృష్ణారెడ్డిదే అన్నారు. కాపులకు ట్రస్టు బోర్డు ఛైర్మన్ గా, మున్సిపాలిటీ ఛైర్మన్‌గా, ధర్మకర్తల మండలి సభ్యులుగా, కౌన్సిలర్లుగా అవకాశం కల్పించారన్నారు. తన తండ్రి హయాంలో కాపులకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక కాపులపై దాడులు పెరిగిపోయాయన్నారు. టీడీపీకి చెందిన కాపులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో రుణాలను మంజూరు చేసేవారన్నారు. రాబోయే ఎన్నికల్లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయ సాధనకు పని చేస్తున్న తనను నిండు మనసుతో ఆశీర్వదించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అత్యంత వైభవంగా లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని, దిగువపల్లిలో వెలసియున్న బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి ఆద్వర్యములో అత్యంత వైభవముగా లక్ష కుంకుమార్చన కార్యక్రమము నిర్వహించడము జరిగినది. సదరు లక్ష కుంకుమార్చన కార్యక్రమములో ఉభయదారులుగా 50 మంది దంపతులు పాల్గొని వారి అభీష్టసిద్ధి కొరకు పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. తంబళ్ళపల్లి శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి కుటుంబ సభ్యులు విచ్చేసి లక్ష కుంకుమార్చన పూజ నందు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన ఉభయదారులకు మరియు భక్తాదులకు ఉచిత అన్నదానము చేయడము జరిగినది. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పవన్ కుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పవన్ కుమార్, దేవస్థాన కార్య నిర్వహణాధికారి చంద్రమౌళి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లాభాలు ఆశించకుండా హోల్‌సేల్ ధరలకే సరుకులు పంపిణీ

అధ్యక్షులు ఆర్ వి సుభాష్ చంద్రబోస్ వెల్లడి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేర్ పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ బాలాజీ సూపర్ బజార్ నందు కొన్న ధరలకే వినియోగదారులకు సరుకులు పంపిణీ చేస్తామని బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం తెలిపారు. గురువారం సూపర్ బజార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు వినియోగదారుల సౌకర్యార్థం సూపర్ బజార్ నందు ఎలాంటి లాభాలు లేకుండా కొన్న ధరలకు పంపిణీ చేయాలని సంకల్పంతో నిర్ణయించుకున్నామన్నారు. సూపర్ బజార్ ప్రారంభం నుండి ఇప్పటివరకు లాభాలు బాటలోని వ్యాపారాలు చేయడం వలన రాష్ట్రములో సూపర్ బజార్ ప్రథమ స్థానానికి వచ్చిందని తెలిపారు. ఈ నెల రోజులు పాటు వచ్చే ఆదివారాలు కూడా ఇక్కడ పని చేసే వారికి సెలవులు లేకుండా వినియోగదారులకు సరుకులు పంపిణీ చేయాలని తీర్మానించమన్నారు. ఈ సూపర్ బజార్ నందు వినియోగదారులు కొన్న సరుకులను వాటిలో వాడకుండా సూపర్ బజారుకు వచ్చి తిరిగి ఇచ్చిన వాటికి కూడా నగదు చెల్లించామని గుర్తు చేశారు. బాలాజీ సూపర్ బజార్ గురించి కొంతమంది విమర్శించారని అయినా వాటిని లెక్కచేయకుండా ప్రతిసారి ఆడిట్ చేయించి ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా లావాదేవీలు నిర్వహించి రాష్ట్రంలోని ఆదర్శంగా తీసుకొచ్చామన్నారు. సూపర్ బజారును కోట్లాది రూపాయలు అభివృద్ధి బాటలో నడిపించిన వినియోగదారులకు, సిబ్బందికి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సూపర్ బజార్ నందు ఇటువంటి అవకాశం లేకుండా వినియోగదారులకు మరికొన్ని సేవలు అందిస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ బజార్ జనరల్ బాడీ విషయంలో కూడా విమర్శలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకముగా కమిటీని ఎంపిక చేసామని తెలిపారు.

విపిఆర్ ని కలిసిన కనుమూరు

విశాలాంధ్ర - గూడూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డిని గురువారం గూడూరు అభివృద్ధి ప్రదాత, వైసీపీ నాయకులు కనుమూరు హరి చంద్రారెడ్డి నెల్లూరు లోని వైపీఆర్ నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. వైపీఆర కు మద్దతు తెలిపారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు.

మాజీ మంత్రి అమర్ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - వి.కోట : మండల కేంద్రమ్మెన వి. కోటలో మాజీ మంత్రి ఎన్. అమర్నాథ్ రెడ్డి బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా దుర్గానగర్, ఈశ్వర్ నగర్, హరిజన వాడ, ఎగువ వీధి బంగ్లాచేను సాయి గార్డెన్స్ కన్యకాపరమేశ్వరీ వీధి తదితరు ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే ఆరు గ్యారంటీ లను ప్రజలకు వివరిస్తూ పలమనేరు అభ్యర్థి గా అమర్నాథ్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎగువ వీధిలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రశాంగించారు. వైఎస్సార్సీపీ అక్రమాలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయన్నారు. నిన్న జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందంటూ పేర్కొన్నారు. టీడీపీ జనసేన కూటమినుద్దేశించి మాట్లాడుతూ రెండు పార్టీల కలయిక వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదని 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమేననివెల్లడించారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడని ఇలా అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. వైనాట్ 175 అంటున్న జగన్ రెడ్డి ఏం సాధించాడని ఆయనకు ప్రజలు ఓటు వేయాలని ప్రశ్నించారు. పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదని ఆయన జోస్యం పలికారు. ప్రజా ప్రయోజనాల కోసం సూపర్ సిక్స్ ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, మండల తెలుగు యువత ధీరజ్ , పార్టీ పంచాయతీ అధ్యక్షుడు నారాయణస్వామి, పంచాయతీ ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు, సోము, మురుగేష్, లక్షణ్, సతీష్, అమర,మురళి, ఓన్ రుపీ ఉదయ్,జయచంద్ర, హరి, ఇక్బాల్, మైనార్టీ నాయకులు నాసిర్, గౌస్ పీర్, మూస,,రూహుల్లా, ఉమర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివకుమారి, జనసేన నాయకులు రెడ్డి భాస్కర్, దిలీప్, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి,
జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ సమక్షంలో

ఏఐటియుసిలోకి పలువురి చేరిక

విశాలాంధ్ర-తిరుపతి : ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణల సమక్షంలో ఐఎఫ్‌టియు నుండి ఏఐటీయూసీలో పలువురు అంగన్‌వాడీకార్యకర్తలు, ఐఎఫ్‌టీయూ నేతలు గురువారం చేరారు. ఈ సందర్భంగా గంగాదేవి, సుభాషిని రాధా లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నేతలు వారికి సాధారంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసు బ్బారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ లు మాట్లాడుతూ మీ అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతుందని సమస్యల పరిష్కా రంలో అందరం కలిసి మెలిసి పని చేద్దామని కార్మికుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు చేస్తున్నామని మనం అందరం కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేద్దామని వారు అన్నారు. మాతృ ఏఐటియుసి మాతృ సంస్థలోకి వచ్చిన అంగన్వాడీ యూనియన్ నాయకురాలు గంగాదేవి రాధాలు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కరించే ఏకైక సంఘం ఏఐటియుసి అని నమ్మి ఈ యూనియన్లోకి వచ్చామని మేము గతంలో అనేక సంఘాల్లో పనిచేశామని అక్కడ కార్మికులకు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని జరగలేదని అందుకోసం గతాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మిక సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం ఏఐటియుసి అని మేము మరల ఇక్కడికి రావడం జరిగిందని మమ్ములను సాదరంగా స్వాగతం పలికిన ఏఐటీయూసీ నాయక త్వానికి ధన్యవాదాలు తెలిపారు. అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఎర్రజెండా నాయకత్వంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు ఏఐటియుసి నాయకత్వం సంపూర్ణ సహకారం అంది ఇవ్వాలని అంగన్వాడి కార్మికుల సమ్మె కాలంలో చేసిన ఒప్పంధాలు అమలుకు మరో పోరాటానికి సిద్ధాపడాలని అందుకు అంగన్వాడీ కార్మికులు మరో పోరాటానికి సిద్ధపడాలని వాడు కోరారు.అంగన్వాడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు స్థానికంగా ఉన్న ఇబ్బందులు కార్మికులకు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పోరాటాలకు పోరాటాలకు కావాలని సమావేశం నిర్ణయించింది.ఈ సందర్భంగా సుమారు 50 మందికి పైగా అంగన్వాడీ కార్మికులు చేరడం జరిగింది .ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి నగర అధ్యక్షుడు కేవైరాజ జిల్లా ఆఫీస్‌ోరర్స్ సిహెచ్ శివకుమార్ చంద్రబాబు వైయస్ మనీ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నాగరా జమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమావతి ప్రధాన కార్యదర్శి చాముండేశ్వరి నాయకులు శశిరేఖ ధనలక్ష్మి మహేంద్ర బాల వెంకటేష్ గంగాదేవి సుభాషిని రాధ నాగరత్న షబీనా నిర్మల సుజాత జీవిత తదితరులు పాల్గొన్నారు

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడమే ప్రథమ లక్ష్యం

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2024 నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు : ఎస్పీ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2024 నేపథ్యంలో గురువారం నాడు త్రినేత్ర అతిథి గృహములో ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో జిల్లా ఎస్పి మలిక గర్గ్ , కలెక్టర్ శ్రీ లక్ష్మి శ సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి, ఆచరించవలసిన ప్రణాళికను దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు శ్రీకాళహస్తీశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి, అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అశేషంగా వచ్చే అవకాశం ఉంది, తదనుగుణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి భద్రతను దృష్టిలో పెట్టుకొని సుమారు 1000 మంది పోలీసులతో పటిష్టమైన భద్రత చర్యలను ఏర్పాటు చేస్తున్నామన్నారు .గత బ్రహ్మోత్సవాల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోటు పాట్లను బేరీజు వేసుకుంటూ సరికొత్త ప్రణాళికతో అన్ని శాఖల సమన్వ యంతో సమిష్టిగా కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము, అదే సమయంలో వీఐపీలకు కూడా తగిన సమయం కేటాయించి ఆ సమయంలోనే వారు దర్శనానికి వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే ఊరేగింపు సమయంలో మాడవీధు లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాశి వరాత్రి పర్వదినాన జిల్లాలోని ఇతర ముఖ్యమైన శైవ క్షేత్రాలలో కూడా భక్తుల సౌకర్యార్థం అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము. కావున శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల బందోబస్తు విధుల నిమిత్తం అవసరమైన ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, ఇతర జిల్లాల నుండి పోలీసులు బందోబస్తు విధుల నిమిత్తం వస్తున్నారు. అలాగే ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, ఎన్జీవోలు కూడా పోలీస్ శాఖకు సహాయం చేస్తున్నార న్నారు.8వ రోజున శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ సమయంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీఆదేశాల మేరకు మహిళా పోలీసు సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా బాల్యవి వాహాల గురించి అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తూ బాల్య వివాహాలను సమూలంగా నిరోధిస్తున్నామన్నారు. శ్రీకాళహ స్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మొదటి రోజు నుండి చివరి రోజు వరకు తీసుకోవాల్సిన చర్యలపై మరియు భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి చర్చించారు. బ్రహ్మో త్సవాల సమయంలో శివయ్య దర్శ నానికి అశేష భక్త జనులు వచ్చే అవకాశం ఉన్నందున, మొదటి ప్రాధాన్యతగా సాధారణ భక్తుల కు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రముఖులకు కూడా అనుకూల సమయంలో దర్శనం కల్పించే ఏర్పాట్లపై చర్చించారు.అగ్నిమాపక సిబ్బంది 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్థానికుల యొక్క సహకారం ఎంతైనా అవసరం ఉందన్నారు.

సురుటుపల్లిలో అట్టహాసంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తొలి రోజు మూషిక వాహనంపై గ్రామదేవత పొన్నెమ్మ ఊరేగింపు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో కార్య నిర్వహణాధికారి కోటిరామచంద్రారెడ్డి పర్యవేక్షణలో 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తులకు వీనుల విందుగా నిర్వహించనున్నారు.ఇందులో భాగంగానే తొలిరోజు గురువారం ఉదయం 7 గంటలకు ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి కోటి రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో ఆలయ అర్చకుడు కార్తికేసన్ బృందం గ్రామదేవత పొన్నెమ్మకు విశేషా లంకరణ అభిషేకం నిర్వహించారు.తదనంతరం మహా సంకల్పం, మహా దీపారాధన జరిగింది.ఉదయం 9 గంటలకు శ్రీ విఘ్నేశ్వరస్వామి వారికి అభిషేకం,సాయంత్రం నాలుగు గంటలకు వాస్తుశాంతి,అంకురార్పణం ప్రక్రియలను జరిపారు.రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై గ్రామ దేవత పొన్నెమ్మ మాడ వీధుల గుండా ఊరేగారు.కాగా 11 రోజులు పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో మార్చి 1వ తేదీన ఉత్సవ మూర్తులు పల్లకి వాహనంపై ఊరేగను న్నారు.మార్చి రెండవ తేదీన చంద్రప్రభ వాహనం,మూడవ తేదీన కామదేను వాహనం, నాలుగవ తేదీన భూత వాహనం, ఐదవ తేదీన అధికారనంది వాహనం, ఆరవ తేదీన గజవా హనం, ఏడవ తేదీన అశ్వ వాహనం,8వ తేదీన వృషభ వాహనం,9వ తేదీన కల్పవృక్ష వాహనం,పదవ తేదీన రావణబ్రహ్మ వాహనంపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు నిర్వహిం చనున్నారు.బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఈ 11 రోజులు పాటు ఆలయాన్ని సందర్శించే భక్తులందరికీ తీర్థ ప్రసాదలను పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి,ట్రస్ట్ బోర్డు సభ్యులు చిత్రా రఘు,సత్య,ఆర్ఎస్బవన్ నిర్వాహకులు రవీంద్ర, మునుస్వామి, అజిత్,విక్రం తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా కె. ధనుంజయులు నాయుడు ఏకగ్రీవం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాల ,సంజయ్ గాంధీ కాలనీ నందు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కే . ధనుంజయులు నాయుడు ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆ పాఠశాల ఆవరణలో ఎస్టియు నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్టియు పక్షాన నిరంతరం కృషి చేస్తానన్నారు. 35 సంవత్సరాలుగా ఎస్టియు సంఘానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి రావడం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేసిన వారిలో ఎస్టియు నాయకులు మునికృష్ణ నాయుడు, జగన్నాథం, మురళీకృష్ణ, రేణుకా దేవి,రమేష్ నాయక్, శ్రీనివాసన్, మనోహర్,అనిల్ కుమార్ జయప్రకాష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

"సిద్ధం" సభను విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే భూమన పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మరో నలభై రోజుల్లోనే ఎన్నికలు ఎదుర్కొనే వేళ రాష్ట్రం లో నాలుగు చోట్ల సిద్ధం సభలు నిర్వహించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారని, ఈ నేపథ్యంలో ఒంగోలులో 10వ తేదీన జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కోరారు. ఒంగోలులో జరగనున్న సిద్ధం సభను 14 నుంచి 15 లక్షల మందితో నిర్వహించే లక్ష్యంతో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మొదట జరిగిన సిద్ధం సభకే తెలుగుదేశం వాళ్ల గుండెలు అదిరిపోయాయని ఆరోపించారు. పట్టుమని ఇరవై వేల మంది లేకకుండా టీడీపీ - జనసేన సభ జరిగితే వాళ్ల అనుకూల పత్రికల్లో గొప్పలు చెప్పుకునే పరిస్థితిని చూస్తున్నాం అన్నారు. వాళ్లిద్దరి సభలకు, మన సభలకు పొంతన లేదన్నారు. జగనన్న మినహా ప్రపంచంలోనే మరే నాయకులు కూడా మూడున్నర లక్షల కోట్ల రూపాయలు నేరుగా పంచిన నాయకులు లేరని గుర్తుచేశారు. అందువల్లే మన పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందన్నారు. జగనన్న ద్వారా లబ్ధిపొందిన వారందరూ జగనన్న పట్ల కృతజ్ఞతతో ఉన్నారని తెలిపారు.ఓట్లు వేసే వారిలో అరవై శాతం మంది జగనన్న వైపే ఉన్నారని పేర్కొన్నారు. మనల్ని వ్యతిరేకించే పత్రికల్లో వచ్చే వార్తలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు ఎన్నికలు జరిగినా మనకు 142 నుంచి 144 స్థానాలు వస్తాయని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్నాయన్నారు. వంద శాతం మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తంచేశారు. కనుకే ఇంత పెద్ద ఎత్తున ప్రజల్లో ఆదరణ లభిస్తోందని తెలిపారు. తిరుపతి నుంచి సిద్ధం సభకు కనీసం15 వేల మంది వెళ్లాలని పార్టీ సూచించిందని తెలిపారు. 250 నుంచి 260 బస్సులు, ఉదయం ఆరుగంటలకే తిరుపతి లో సిద్ధంగా ఉంటాయన్నారు. దీనికి తగ్గట్టే అందరూ బయలు దేరేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. పురుషులే ఎక్కువ సంఖ్యలో రావాలన్నారు. తిరుపతి అభివృద్ధి గురించే ఇప్పుడు దేశమంతా చర్చ జరుగుతోందన్నారు

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని సత్కరించిన టీటీడీ ఉద్యోగులు

విశాలాంధ్ర-తిరుపతి : ఇస్కాన్ రోడ్డు సమీపంలో టీటీడీ ఉద్యోగుల కోసం ఇండోర్ స్టేడియం నిర్మాణానికి 7.50 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, భూమన కరుణాకర రెడ్డి అధ్యక్షతన ఆమోదం తెలిపిన టీటీడీ పాలక మండలి...ఇండోర్ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ద్వారా తమ14 సంవత్సరాల కల నెరవేరనుందని భూమన కరుణాకర రెడ్డి సమక్షంలో తమ సంతోషాన్ని వ్యక్తం చేసిన టీటీడీ ఉద్యోగులు.తమ అభ్యర్థన మేరకు ఆగమేఘాల మీద స్పందించినందుకు భూమనకు ఉద్యోగుల కృతజ్ఞతలు.. టెన్నిస్, షటిల్, కారమ్స్, స్విమ్మింగ్ పూల్, జిమ్, లాన్ టెన్నిస్ క్రీడలు ఆడేందుకు వీలుగా ఇండోర్ స్టేడియం నిర్మించనున్న టీటీడీ.యోగా హాల్ కూడా ఇండోర్ స్టేడియంలో అంతర్భాగంగా నిర్మాణం.ఈ కార్యక్రమంలోపాల్గొన్న టీటీడీ ఉద్యోగులు తులసీ ప్రసాద్, వాసు, వెంకట రమణ, అనిల్, యశ్వంత్, క్రాంతి, వేణు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.